జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 6 జూన్ 2026 | సంపుటి : 14 | సంచిక : 276 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి.?

**వర్షం పడితే చాలు నీరు జమ: ప్రజలకు ఇబ్బందులు.?**

**నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుంది.?**

**అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కరించాలి: ప్రజలు**





**ఇబ్రహీంపట్నం జూన్ 5 ప్రజాజ్యోతి:**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు వెళ్లే రహదారిలో, అపోలో ఫార్మసీ ముందు వర్షం పడితే నీరు జమై రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది... గతంలో దుకాణదారులు పలుమార్లు అధికారులకు విన్నపించుకున్న నామమాత్రంగా పనులు చేసి వదిలేసారు. దీంతో సమస్య అలాగే ఉండిపోవడంతో వాహనదారులకు, పాదచారులకు, దుకాణదారులకు ఇబ్బంది నెలకొంది. ఈ యొక్క వర్షపు నీరు నిల్వ ఉండడంతో మురుగుగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. ఈ యొక్క సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుచున్నారు..

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలి : ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక సిరిసిల్ల**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 05(ప్రజాజ్యోతి)**



పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు ఉద్యమంగా చేపట్టాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక సిరిసిల్ల పిలుపునిచ్చారు. శుక్రవారం హయత్ నగర్ బార్ అసోసియేషన్ మండల న్యాయ సేవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక సిరిసిల్ల, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఫర్హాన్ బేగం, మార్నింగ్ కోర్టు జడ్జి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి ప్రియాంక సిరిసిల్ల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఒక ఉద్యమంలా మొక్కను నాటి ఆ మొక్క ఆలనా పాలన చూసుకోవాలన్నారు.వృక్ష సంపద ఎంత పెరిగితే మానవుని జీవితం అంత ఆరోగ్యంగా ఉంటుందని ఆమె అన్నారు.నేడు మానవులు చేసే కొన్ని తప్పిదాల వల్ల వాయు కాలుష్యం పెరిగి మానవులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఇష్టానుసారంగా చెట్లను నరికి వేయడం వల్ల వాతావరణంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. చెట్లు ఎక్కువగా పెంచితేనే వర్షాలు విరివిగా కురుస్తాయని, తద్వారా పుష్కలంగా పంటలు పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారన్నారు.ఒక మొక్కను నాటి వదిలి వేయవద్దని ఆ మొక్క పెరిగి పెద్ద అయ్యేవరకు దాని ఆలన పాలన చూసుకోవాలన్నారు. అనంతరం హయత్ నగర్ కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు.ఇక్కడ ఉండే న్యాయవాదులు అందరూ వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు పల్లె లింగం గౌడ్, జనరల్ సెక్రెటరీ వేముల రామ్మోహన్, ఉపాధ్యక్షులు పంతుల ప్రవీణ్, కోశాధికారి రాజేష్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ శివకుమార్,లేడీ రిప్రజెంటివ్ భార్గవి, ఈసీ మెంబర్స్ పద్మ, సాంబశివుడు,సతీష్ రాజు,మాధురి, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవిబాబు, ఎంఎల్ఎస్ఎ స్టాఫ్ వెంకటేష్, ఇరుకోర్టుల సూపరిండెంట్స్, న్యాయవాదులు,సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## హిమాయత్‌నగర్‌లో బట్టల దుకాణంలో అగ్నిప్రమాదం

**షార్ట్ సర్క్యూట్‌తో రూ.5 లక్షల ఆస్తి నష్టం.. స్థానికుల చొరవతో మంటలు అదుపులోకి**

**మొయినాబాద్: జూన్ 5( ప్రజా జ్యోతి)**



మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్‌నగర్ పోచమ్మ బస్తీ లో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అనురాధ టెక్స్ టైల్స్ బట్టల దుకాణంలో మంటలు చెలరేగి భారీ నష్టం వాటిల్లింది. స్థానికుల కథనం ప్రకారం, రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో దుకాణంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మంటలను గమనించిన పరిసర ప్రాంత ప్రజలు వెంటనే అప్రమత్తమై దుకాణం తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. బకెట్లతో నీటిని పోస్తూ మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వారి సకాలంలో స్పందన వల్ల మంటలు మరింత వ్యాపించకుండా నిలువరించగలిగారు. ఈ అగ్నిప్రమాదంలో దుకాణంలో ఉన్న వస్త్రాలు, ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ.5 లక్షల మేర నష్టం జరిగినట్లు దుకాణ యజమాని అనురాధ తెలిపారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమని బాధితురాలు, స్థానికులు పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది. స్థానిక ప్రజలు కూడా బాధితురాలికి అండగా నిలవాలని కోరారు.

## ఒక్క మొక్క నాటండి.. భవిష్యత్‌ను కాపాడండి

**ఎమ్మెల్యే కాలే యాదయ్య.. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి):**





పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ఒక్క మొక్క నేడు నాటితే, రేపటి తరాలకు అది జీవనాధారంగా మారుతుంది" అని అన్నారు. చెట్లు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, కాలుష్య ప్రభావాలను తగ్గించడంలో చెట్ల పెంపకం ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో హైడ్రా భారీ ఆపరేషన్



- 200 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్
- రూ. 30 వేల కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా
- హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా రక్షణ చర్యలు
- 250 కోట్ల సంవత్సరాల చరిత్రను కాపాడిన హైడ్రా
- ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి హైడ్రా నీరాజనం

# ఉప్పల్ ట్రాఫిక్ కష్టాలు, పట్టించుకోని అధికారులు

జాతీయ రహదారి మూసివేత ప్రజలకు ప్రత్యామ్నాయాలు కరువు

గుంతలమయమైన రోడ్లతో పెరుగుతున్న ప్రమాదాలు

వర్షాకాలం, స్కూళ్ల ప్రారంభం తో మరింత ఇబ్బందులు.

ట్రాఫిక్ సీఐ నాగరాజుకు వినతిపత్రం అందజేసిన ఉప్పల్ టిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి నెర్ధం భాస్కర్ గౌడ్



**ఉప్పల్, జూన్ 5, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు రోజు రోజు కూ తీవ్రమవుతున్నాయని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ రాష్ట్ర కార్యదర్శి నెర్ధం భాస్కర్ గౌడ్ కోరారు. ఉప్పల్ రింగ్ రోడ్డు లోని జాతీయ రహదారి మూసివేత తో ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం స్థానిక ట్రాఫిక్ సీఐ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2018లో ప్రారంభమైన వరంగల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల ఉప్పల్ ప్రజలు ఎన్నేళ్లుగానో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ పనులు నత్తనడకన సాగుతుండగా, తాజాగా జాతీయ రహదారిని మూసివేయడంతో ట్రాఫిక్ సమస్యలు మరింత జటిలంగా మారాయని అన్నారు. ఈ నెల 7న ఉప్పల్ బాగాయత్‌లో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో ఈసమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారులి . వర్షాకాలం ప్రారంభం కావడంతో పాటు త్వరలో పాఠశాలలు తెరుచుకోనున్న నేపథ్యంలో విద్యార్థులు ఉద్యోగులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. జాతీయ రహదారి మూసివేతకు ప్రత్యామ్నాయంగా చూపిస్తున్న అంతర్గత రోడ్లు సైతం గుంతల మయంగా మారి మరమ్మతుల్లో ఉండటంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్లపై గుంతలు, ట్రాఫిక్ రద్దీ కారణంగాప్రమాదాల సంఖ్య పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేసిన భాస్కర్ గౌడ్, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. జాతీయ రహదారిని సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు. ఉప్పల్ ప్రజలు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే మానవాళికి మనుగడ ఉంటుంది బిజెపి నాయకులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ జలకన్య పార్క్ దగ్గర బిజెపి యువ నాయకులు శైలేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో బిజెపి నాయకులు కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, బట్ట సంచులను ఉపయోగించడం, వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటడం, నీటిని, విద్యుత్తును ఆదా చేయడం వంటి వాటిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ఎవరిదో బాధ్యత అనే భ్రమలో జీవిస్తూ పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాం అన్నారు. దీనివలన ఉష్ణోగ్రతలలో మార్పులు సంభవిస్తూ అకాల వర్షాలు, తీవ్రతరమైన ఎండలు, కలుషితం అవుతున్న నేల, నీరు గాలి వల్ల మానవాళి మనుగడకు తీవ్ర ముప్పు ఏర్పడుతుంది అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల చుట్టూ చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు, దుర్గ ప్రసాద్, మని భూషణ్, కమలాకర్ రెడ్డి, కుమార్ చారి, రఘు, రమేష్, సంతోష్, నరసింహ, హరీష్ తదితరులు పాల్గొన్నారు



## హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన థ్రెడ్ పోచంపల్లి ప్రదర్శన

### తెలంగాణ ప్రసిద్ధ ఇకత్ వారసత్వానికి అద్భుత వేదిక





**శేరిలింగంపల్లి,జూన్ 05 (ప్రజాజ్యోతి):** తెలంగాణకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చిన పోచంపల్లి ఇకత్ కళా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న థ్రెడ్ పోచంపల్లి ప్రదర్శనను హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హాల్–4లో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత ఓ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు ఓ భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, చేనేత కళాకారులు,పరిశ్రమ ప్రతినిధులు, చేనేత ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం తెలంగాణ జానపద కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రారంభమై సందర్శకులను ఆకట్టుకుంది. ప్రత్యేకంగా రూపొందించిన ప్రవేశ మండపంలో సంప్రదాయ మగ్గాల ప్రదర్శన,పద్మశ్రీ పురస్కార గ్రహీతల చేత రూపొందించిన అద్భుత హస్తకళాఖండాలు, సహజ రంగులు,వాటి తయారీకి ఉపయోగించే పదార్థాల ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఆధునిక ఏఐ ఎక్స్‌పీరియన్స్ బూత్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సందర్శకులు వర్చువల్‌గా పోచంపల్లి ఇకత్ దుస్తులను ధరించి ఆ అనుభూతిని పొందే అవకాశం కల్పించారు. ఇకత్ తయారీ ప్రక్రియను దశలవారీగా వివరిస్తూ ప్రత్యేక విజువల్ గ్యాలరీని కూడా ఏర్పాటు చేశారు. 100కు పైగా స్టాళ్లలో సంప్రదాయ చీరలు,ఆధునిక ఫ్యాషన్ దుస్తులు, పురుషుల వస్త్రాలు,గృహ అలంకరణ ఉత్పత్తులు, జీవనశైలి ఉత్పత్తులు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. పోచంపల్లి నేయకళ ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఎలా విస్తరిస్తోందో ఈ ప్రదర్శన ప్రతిబింబిస్తోంది. తెలంగాణ టూరిజం శాఖ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై,పోచంపల్లి గ్రామ సందర్శనకు ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలను ప్రచారం చేస్తోంది. వీటి ద్వారా సందర్శకులు నేరుగా నేత కుటుంబాలను కలుసుకుని, సంప్రదాయ మగ్గాల పనితీరును వీక్షించే అవకాశం పొందనున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... తెలంగాణ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్, సికింద్రాబాద్, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రదర్శనను సందర్శించి,అసలైన చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా వేలాది నేత కుటుంబాలకు మద్దతు అందించాలని కోరారు. పోచంపల్లి ప్రాంతీయ వంటకాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆహార స్టాళ్లు సందర్శకులకు సాంస్కృతిక అనుభూతిని కలిగిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న థ్రెడ్ పోచంపల్లి ప్రదర్శన జూన్ 7, 2026 వరకు కొనసాగనుంది. తెలంగాణ చేనేత వైభవాన్ని తెలుసుకోవడానికి, అనుభవించడానికి, ప్రోత్సహించడానికి ఇది అరుదైన అవకాశంగా నిలవనుంది.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### ----మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి

**శామీర్ పేట్, జూన్ 05,(ప్రజాజ్యోతి)** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, అందుకు తమ వంతుగా మొక్కలు నాటాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిపై మానవాళి మనుగడకు ప్రకృతి సమతుల్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. అందువల్ల అడవులు, చెట్లు నరికివేత మానుకోవాలని, లేకుంటే భావితరాలకు పెను ప్రమాదం సృష్టించిన వారమవుతామని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని మున్సిపాలిటీ



కమిషనర్ వెంకటగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ స్ఫూర్తి, మున్సిపాలిటీ మేనేజర్ ఉషా, ఆర్ఐ రాజేశ్వర్ రెడ్డి,గౌతమి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, దేవేందర్, మల్లిఖార్జున్, సుభాష్,స్థానిక నాయకులు కామిడి వెంకట నర్సింహ రెడ్డి, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సాయిబాబా కాలనీలో రూ.84 లక్షలతో డ్రైనేజీ సీసీ రోడ్ నిర్మాణ పనులు

**పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,జూన్ 5, ప్రజా జ్యోతి:** ఉప్పల్ డివిజన్ సాయిబాబా కాలనీ లో రూ.84 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొత్తం రూ.84 లక్షలతోడ్రైనేజీ, నిర్మాణం పనులు చేపట్టరు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "కాలనీవాసులతో కలిసి పనులను పరిశీలించారు వర్షాకాలం లోపు డ్రైనేజీపనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు త్వరలో నే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం సాయిబాబా కాలనీ ని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కాలనీ అధ్యక్షుడు లెక్కల అంజిరెడ్డి తుమ్మల దేవిరెడ్డి సురేష్,రాంచంద్రారెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,సునీత,ప్రమోద,సువర్ణ ,సుబ్బారెడ్డి, గణేష్, జంగారెడ్డి,రత్నం, బీమ్‌సీన్ ఉపేందర్, రాంచంద్ర, మల్లికార్జున్, గడ్డి నర్సింహారెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, లింగంరెడ్డి శ్రీకాంరెడ్డి, అలుగుల అనిల్, సురేష్ లక్ష్మరెడ్డి వీరప్ప తదితరులు పాల్గొన్నారు

## చెట్లు పెంచితేనే భవిష్యత్‌కు భద్రత..!

- చేవెళ్లలో శ్రమదానం చేసి మొక్కలు నాటిన బీజేపీ నేతలు
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- డా. వైభవ్ రెడ్డి, అనంత్ రెడ్డి





**చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి):** పచ్చదనం పెంపొందితేనే భావితరాలకు సురక్షితమైన భవిష్యత్ సాధ్యమవుతుందని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి, చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల అభివృద్ధి పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని గుండం(పుష్కరిని) ప్రాంతంలో మొక్కల నాటడం, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక కర్తవ్యమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, హరితమయమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం చేపడతామని తెలిపారు. దేశంలోని ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దినప్పుడే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు. చెట్ల పెంపకం ద్వారా కాలుష్య నియంత్రణతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన జీవన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, శర్వలింగం, అడెట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కృష్ణగౌడ్, జైశంకర్, రామన్నగూడ కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, చేవెళ్ల కౌన్సిలర్ మనిషా అనంత్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, పాగా వెంకటేష్, గణేష్, జయసింహ రెడ్డి, గోవర్ధన్, రవి పామెన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్

**-:అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతము చేయాలని పిలుపునిచ్చారు**



**శేరిలింగంపల్లి,జూన్ 05 (ప్రజాజ్యోతి):** ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి విచ్చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు మియాపూర్ వెజిటేబుల్ మార్కెట్ ఆవరణలో నిర్వహించబోయే బహిరంగ సభలో పాల్గొననున్న తరుణంలో కార్యక్రమ విధి విధానాలు,ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తో చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుండి ప్రజలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటనతో నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊపు రానుందని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం నూతనంగా తెలంగాణ యాదవ ఫెడరేషన్ ఛైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన మారబోయిన రఘునాథ్ యాదవ్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తదితర డివిజన్ ల మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వాడ బస్తీలో అభివృద్ధికి కొత్త రూపం

**రూ.45 లక్షలతో ఆధునిక కమ్యూనిటీ హాల్ నిర్మాణం**

**యువత కోసం ఆధునిక జిమ్ -- పేద ప్రజల శుభకార్యాలకు కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి**

**మొదటి అంతస్తు పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ పరిధిలోని పార్థివాడ (పిట్టల బస్తీ) అభివృద్ధిలో మరో కీలక అడుగు పడుతోంది. స్థానిక ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ.45 లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్మ కమ్యూనిటీ హాల్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు పనులను మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత వారికి పలు సూచనలు చేశారు. భవనం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్ని సౌకర్యాలతో నిర్మించాలని ఆదేశించారు. మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ పార్థివాడ (పిట్టల బస్తీ) యువత ఎంతో కాలంగా జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారని, వారి అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆధునిక పరికరాలతో కూడిన జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువత ఆరోగ్యంగా ఉండేందుకు, క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఈ జిమ్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా జిమ్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తును స్థానిక ప్రజలు తమ వివాహాలు, శుభకార్యాలు, కుటుంబ వేడుకలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనువుగా నిర్మిస్తున్నామని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి రావడం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా పిట్టల బస్తీ ప్రజలకు ఒకే భవనంలో సామాజిక అవసరాలు, యువత కోసం ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బస్తీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, బస్వరాజ్, బబ్లూ, శోభన్ బాబు, చమన్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు







**కూకట్ పల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని కేపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో కేపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్ & స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేష్ శంకర్ గౌడ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో శ్రావణి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్త, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, కేకే కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ ప్రజాసేవలో సత్యం శ్రీరంగం మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ గౌడ్, సుంకన్న, ఇమ్ము, నరేష్ ఆధ్వర్యంలలో కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో విజయ దుర్గ సెంటర్ లో పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు గుండ జ్యోతి, విజయ లక్ష్మి, మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, ఏ ఎం సి డైరెక్టర్ ఫణి కుమార్, అరుణ్ గౌడ్, సృంజిత్ గౌడ్, కనకయ్య ముదిరాజ్, పవన్ గాండ్ల, ఆదిత్య, సంధ్య, ప్రణతి, అరవింద, నరేష్, వెంకటేష్, యుగేందర్, సాగర్, శ్రీశైలం, శంకర్, ఖలీమ్, విశాల్, నవీన్, ప్రశాంత్, లడ్డు, సాయి, పద్మ, శ్వేతా, జల్ల శివ, ప్రభాకర్, మల్లేష్, అమీర్, పాల్, రమేష్ గుప్త, శ్రీకాంత్, కనకరాజు యాదవ్, అరవింద్ గౌడ్, వెంకీ, శ్రీనివాస్, ఖేరా సింగ్, జ్యోతి, శ్రీను, కలికోట మహేష్, గోవింద్, పవన్, పారిశుద్ధ కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే





**శేరిలింగంపల్లి,జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ కుడి కుంట చెరువు వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగినది.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిఏసి చైర్మన్ గాంధీ పిలుపునిచ్చారు.పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు,ప్రకృతి వనరుల క్షీణత మానవ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యవసరమని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.పర్యావరణాన్ని కాపాడుదాం... భవిష్యత్తును రక్షిద్దాం,ఒక్క మొక్క ఎన్నో ప్రాణాలకు ఆధారం,ప్రకృతి మన సంపద పరిరక్షణ మన బాధ్యత అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలు, కాలనీలు,విద్యాసంస్థలు, కార్యాలయాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,నీటి వనరులను సంరక్షించడం,చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని చైర్మన్ గాంధీ కోరారు.ప్రపంచ మానవాళికి మొక్కే జీవనాధారం అని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటి సంరక్షించాలని,ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా ఇంటి పరిసర ప్రాంతాలలో ఇంకుడు గుంతల ఏర్పాటు చేసుకోవాలని,వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో యు బి డి అధికారులు విక్రమ్,నాయకులు మారబోయిన రాజు యాదవ్,గణేష్ ముదిరాజ్, కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీ పొడిలో కల్తీపై అప్రమత్తంగా ఉండాలి

**-టీ బోర్డ్ ఆఫ్ ఇండియా, ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచనలు**



**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** టీ పొడిలో కల్తీపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని టీ బోర్డ్ ఆఫ్ ఇండియా, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించాయి. టీ ఆకుల రూపం, రంగు, బరువును కృత్రిమంగా మెరుగు పరచేందుకు బిస్మార్క్ బ్రౌన్, పొటాషియం బ్లూ, ఇండిగో వంటి అనుమతిలేని రంగులు కలపడం ఆరోగ్యానికి హానికరమని పేర్కొన్నాయి. చల్లటి నీటిలో లేదా తడి ఫిల్టర్ పేపర్‌పై టీ ఆకులను ఉంచి పరీక్షించడం ద్వారా కల్తీని గుర్తించవచ్చని తెలిపాయి. నిజమైన టీ రంగును నెమ్మదిగా విడుదల చేస్తే, కల్తీ టీ వెంటనే రంగు వదులుతుందని వివరించాయి. ప్యాకెట్ లేకుండా విక్రయించే టీతో పోలిస్తే, నాణ్యత నియంత్రణ ప్రమాణాలు పాటించే గుర్తింపు పొందిన బ్రాండ్ల ప్యాక్ చేసిన టీని కొనుగోలు చేయడం సురక్షితమని సూచించాయి. వినియోగదారులు నమ్మకమైన విక్రేతల నుంచి మాత్రమే టీ పొడిని కొనుగోలు చేసి, నాణ్యత ధ్రువీకరణలను పరిశీలించాలని అధికారులు సూచించారు.

## పెండింగ్ పనుల పూర్తి కోసం ఈఈ వెంకటేష్‌ను కలిసిన శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, జూన్ 5: (ప్రజా జ్యోతి)**

బీహెచ్ఈఎల్ కాలనీ, రాజీవ్ వీకర్ సెక్షన్, బందోబస్తీ తదితర ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి విద్యుత్ శాఖ ఈఈ వెంకటేష్‌ను కోరారు. ఈ సందర్భంగా ఈఈ వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయా ప్రాంతాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఈఈ వెంకటేష్, పెండింగ్ పనుల పురోగతిపై సమీక్షించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**




**కూకట్ పల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య జన్మదిన కార్యక్రమాలు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రీ హేమ దుర్గాభవన్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని లక్ష్మయ్య చేత కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు సముచిత గౌరవం ఉంటుందని, వారికి మంచి పదవుల లభించే లాగా తన వంతు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు నాయకులకు మంచి పదవులు లభిస్తాయి అని పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాయిబాబా చౌదరి, ధర్మ రావు, మస్తాన్ రెడ్డి, కనకయ్య, పిడికిటి గోపాల్ చౌదరి, మేకల మహేష్, నసీర్, మోహన్ నాయక్, బండి సుధా, సంధ్య, కల్పన, అపర్ణ , జయలక్ష్మి, రాజేశ్వరి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, దానలక్మి,రజని, నాగమణి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రానికి విరాళం

**రూ.1.50 లక్షలు అందజేసిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్**

**సామాజిక సేవకు మరో నిదర్శనం**

**భక్తి, సేవా భావంతో ముందుకొచ్చిన తూము శ్రావణ్ కుమార్**



**కూకట్ పల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** దక్షిణ కాశీగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం కోసం మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఉదారంగా రూ.1,50,000/- విరాళం అందజేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, సమాజ సేవ పట్ల తన నిబద్ధతను చాటుకుంటున్న తూము శ్రావణ్ కుమార్ ఈ విరాళాన్ని అందజేయడం పట్ల మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణం పూర్తయిన అనంతరం వేలాది మంది భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు సాయిని శ్రీనివాస్, సత్రం మేనేజర్ కర్రు తిరుపతి, సంఘ నాయకుడు కచ్చుకాయల దేవరాజ్, తూము శ్రావణ్ కుమార్ నివాసానికి వెళ్లి విరాళ నగదును స్వీకరించారు. అనంతరం శ్రావణ్ కుమార్ ని, వారి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. సమాజ హితం, ఆధ్యాత్మిక సేవ, దాతృత్వం కలగలిపిన ఈ విరాళం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని సంఘం నాయకులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న నిత్యాన్నదాన సత్రానికి సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు తమ వంతు సహకారం అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ "వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహం తూము శ్రావణ్ కుమార్, వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు. భక్తి -- సేవ -- దాతృత్వానికి ప్రతీకగా నిలిచిన తూము శ్రావణ్ కుమార్ కి మున్నూరు కాపు సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

## మానవ మనుగడకు జీవనాధారం ప్రకృతి

**ఇబ్రహీంపట్నం సుస్థిరాభివృద్ధే లక్ష్యం..పర్యావరణాన్ని కాపాడుకుందాం...**

**విస్తరిస్తున్న పట్టణీకరణకు తోడు ప్రకృతి పరిరక్షణ ముఖ్యం....**

**నియోజకవర్గం ప్రజలకు పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు...**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి...**




**ఇబ్రహీంపట్నం జూన్ 5 ప్రజాజ్యోతి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రోజురోజుకు హైదరాబాద్ నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో శివారులో ఉన్న ఇబ్రహీంపట్నం పట్టణీకరణకు గురవుతోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఓ వైపు అభివృద్ధిని స్వాగతిస్తూనే... మరోవైపు పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మానవ మనుగడకు జీవనాధారమైన ప్రకృతిని పరిరక్షిసరీర్తీ... భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలువాలని చెప్పారు. ఒక్కొక్కరు ఒక మొక్క నాటడం, నీటిని ఆదా చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి చిన్నచిన్న చర్యలే రేపటి తరాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన భూమిని అందించగలవని పేర్కొన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు విద్యుత్ వాహన వినియోగం, గ్రీన్ ఎనర్జీ దిశగా సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం, అర్బన్ పార్కులు, చెరువుల పునరుద్ధరణతో హైదరాబాద్ నగరాన్ని నెట్-జీరో సిటీగా మార్చే లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని... ఇందులో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తున్న వారికి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మారేడుపల్లిలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జూన్ 5.(ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మారేడుపల్లిలోని నెహ్రూ నగర్ పార్కులో శుక్రవారం ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ భూమి మన ఇల్లు, ప్రకృతి మన జీవనాధారమని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్య ప్రభావాల నుంచి భూమిని రక్షించుకోవాలంటే పచ్చదనాన్ని పెంపొందించడమే ఉత్తమ మార్గమన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని తెలిపారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించాలంటే పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి, దానిని సంరక్షించాలని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించడం కూడా మన బాధ్యతేనని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్, డివిజన్ అధ్యక్షులు నగేష్ యాదవ్, బద్రి యాదవ్, సంతోష్ యాదవ్, వైష్ణవి యాదవ్, శ్రీనాథ్, అరవింద్ యాదవ్, స్థానిక నాయకులు, కాలనీవాసులు, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

## మాన్‌సూన్ రెగట్టాలో అగ్రస్థానానికి రవికుమార్



**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి)** : హుస్సేన్‌సాగర్‌లో జరుగుతున్న 27వ మాన్‌సూన్ రెగట్టా నేషనల్ ర్యాంకింగ్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ నాలుగో రోజు పోటీల్లో తెలంగాణకు చెందిన డిఫెండింగ్ నేషనల్ చాంపియన్ రవికుమార్ అద్భుత ప్రదర్శనతో లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. చివరి రేసులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన అతడు మొత్తం 12 పాయింట్లతో ముందంజలో నిలిచాడు. మరో తెలంగాణ సెయిలర్ వుట్ల నరసింహ 14 పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా, ఎస్కే రమీజా భాను 21 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈ నెలాఖరులో మొరాకోలో జరిగే వరల్డ్ చాంపియన్‌షిప్‌కు భారత జట్టు తరఫున ఎంపికైన 14 ఏళ్ల రవికుమార్ పేద కుటుంబం నుంచి ఎదిగి జాతీయ చాంపియన్‌గా నిలవడం విశేషం. శనివారం జరిగే చివరి రెండు రేసులతో మాన్‌సూన్ రెగట్టా విజేత నిర్ణయంకానుంది. ఇతర విభాగాల్లో ప్రీత్ సివాల్, కాత్యాయని కౌశిక్, బద్రీనాథ్ నిరుడు-రిశ్విక జోడీ, శరణ్య జాదవ్-శివం వాల్మీకి జోడీలు తమ తమ విభాగాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి.

## జూన్ 7 న సీఎం చేతుల మీదుగా ఎమ్మెల్సీ భవనానికి శంకుస్థాపన

### ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



**ఉప్పల్, జూన్ 5, ప్రజా జ్యోతి :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన ప్రధాన కార్యాలయ భవన శంకుస్థాపన కార్యక్రమం జూన్ 7న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించనున్న సందర్భంగా ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి ఉప్పల్ భగాయత్ లోని కార్యక్రమ స్థలాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లు, విభాగాధిపతులు ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ పోలీస్ వాటర్ వర్క్స్ శాఖల అధికారులతో కలిసి కార్యక్రమ నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. వేదిక నిర్మాణ పనులు, అతిథుల కూర్చొనే ఏర్పాట్లు,పార్కింగ్ సదుపాయాలు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారుకార్యక్రమని కి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు హాజరు కానున్నందున అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు, రాధిక గుప్తా, సంచిత్ గంగ్వార్, వికాస్ మహతో, పారిశుద్ధ్య అధనపు కమిషనర్ రఘు ప్రసాద్, పరిపాలన అధనపు కమిషనర్ వేణుగోపాల్, చీఫ్ ఇంజనీర్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ యుబిడీ సునంద, ఎస్.ఈ శ్రీనివాస్ రావు, ఈ ఈ రోహిణి, ఈ ఈ రమేష్ బాబు, పీడి యూసీడీ సురేష్ కుమార్, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఎంతమాలజిస్ట్ మాధవ రెడ్డి బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ ఇతర సంబంధిత శాఖల



## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి.

### షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.
### షాద్నగర్లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ సన్నహాక సమావేశం.
### పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.



**కొత్తూర్ జూన్ 05 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరిని కలిసి సభ్యత్వ నమోదు చేపట్టాలని పేర్కొన్నారు. మండల స్థాయి సమన్వయ కర్తలు బూత్ స్థాయి అధ్యక్షులతో కోఆర్డినేట్ చేసుకొని సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కాపాడుకుంటుందని ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని ఆయన ఆయన కోరారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా సైకిల్ ర్యాలీతో అవగాహన కల్పించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్‌బీనగర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్‌బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ నుంచి కొత్తపేట వరకు సైకిల్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ప్రకృతి వనరుల క్షీణత నేపథ్యంలో చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, నీటి వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి సత్యం చారి గండి సన్నీ యాదవ్ రవి ముదిరాజ్ గండికోట శ్రీనాథ్ ముద్ద కళ్యాణ్ ప్రదీప సదానంద్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో జడ్చర్ల రేవంతన్న సభకు కొత్తూరు మండలం నుండి కదిలిన జనసంద్రం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి
### నేతృత్వంలో భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు
### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న పిలుపుతో జడ్చర్ల విజయగర్జనకు ఉత్సాహంగా బయలుదేరిన జనవాహిని



**కొత్తూర్ జూన్ 05 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల వేదికగా తెలంగాణ ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించబోయే చారిత్రాత్మక భారీ బహిరంగ సభకు షాద్‌నగర్ నియోజకవర్గంలో "చలో జడ్చర్ల" సెగ తాకింది. నియోజకవర్గ అగ్రనేత, ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ పిలుపును అందుకుని కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద ఎత్తున జడ్చర్లకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బోకుల శ్రీరాములు,బాసు నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,మాజీ ఉపసర్పంచ్ దయ్యాల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే ప్రాణవాయువు

### -----అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి



**శామీర్ పేట్, జూన్ 05,(ప్రజాజ్యోతి)** మొక్కలు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటీ లాల్ గడి మలక్ పేట్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల యొక్క ప్రాధాన్యత పై వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. భూమి మనందరి ఇల్లు, ప్రకృతి మన జీవనాధారం అని పేర్కొంటూ, వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు సరసం వనజ అశోక్ రెడ్డి, గూదె వెంకటేశ్, నాయకులు కోడూరి దినేష్ మరియు అధికారులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ జన్మదిన వేడుకలు



**శామీర్ పేట్, జూన్ 05,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ జన్మదిన వేడుకలు తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబసభ్యులు, అభిమానుల సమక్షంలో దోసకాయల వెంకటేష్ కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ కార్యకర్తలు, పలువురు నాయకులు సోషల్ మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ దోసకాయల లత, నాయకులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్, శ్రీనివాస్, దుర్గం ప్రవీణ్ యాదవ్, శ్రీనాథ్, నర్సింలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కానాజిగూడ బృందావన్ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం

### రూ.15.5 లక్షల వ్యయంతో పనుల ప్రారంభం -- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూన్ 5: (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కానాజిగూడ 195వ డివిజన్ బృందావన్ నగర్ కాలనీలో రూ.15.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, వర్షాకాలంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారమని తెలిపారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతో నిధులు మంజూరై పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు, మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం వెం...


## సుస్థిర భవిష్యత్తు నిర్మాణంలో యువత కీలకం

### -ఎఫ్‌బీహెచ్ ఛైర్మన్ మణికొండ వేదకుమార్



**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్(ఎఫ్‌బీహెచ్) 26వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నగరంలోని ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) తెలంగాణ స్టేట్ సెంటర్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రొ.డా.రమణ నాయక్ బానోతు అధ్యక్షత వహించగా ఎఫ్‌బీహెచ్ ఛైర్మన్ వేదకుమార్ మణికొండ స్వాగతం పలికారు. ఎఫ్‌బీహెచ్ 2025-26 వార్షిక సంచికను ప్రొ.దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర పట్టణాల అభివృద్ధి పర్యావరణ పునరుద్ధరణ, సుస్థిర ప్రణాళికలతో ముడిపడి ఉండాలని పేర్కొన్నారు. వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, చెరువులు, అడవులు, జీవవైవిధ్యం, వారసత్వ కట్టడాల సంరక్షణ కోసం ఎఫ్‌బీహెచ్ 26 ఏళ్లుగా కృషి చేస్తోందన్నారు. సుస్థిర, పర్యావరణ హిత భవిష్యత్తు నిర్మాణంలో యువత భాగస్వామ్యం అత్యంత అవసరమని పిలుపునిచ్చారు. సంఘమిత్రా మల్లిక్ ప్రత్యేక గీతం ఆలపించగా, ప్రొ.ఆర్.నర్సింహం, డా.చక్రధర్ పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని వివరించారు. వార్షిక సంచికకు వ్యాసాలు అందించిన రచయితలను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. టి.వివేక్, చకిలం వేణుగోపాలరావు, పి.నరహరి, సుబాష్ రెడ్డి, ఎం.పాండురంగారావు, ఆర్కిటెక్ట్ జె.గాయత్రి, కమతం మహేందర్ రెడ్డి, ఫ్రొక్ ఖాదర్, డా.జై కిషన్, జి.వి.ఎల్.విజయ్ కుమార్, వెంకటేశ్వరరావు, బ్రదర్ వర్గీస్ ఎంఎస్ఐ, సయ్యద్ ఖాలిద్, శ్రీలత, మురళి, అడ్వకేట్ మహ్మద్ అఫ్జల్, లయన్ ధనుంజయ, పురావస్తు పరిశోధకుడు బాబ్జీరావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎం.హనుమంతరావు సమీక్షా ప్రసంగం చేయగా, శోభా సింగ్, వెంకటేశ్వరరావు వ్యాఖ్యాతలుగా వ్యవహరించగా ప్రొ.మర్రి రమేష్ వందన సమర్పణతో ముగిసింది.

## మన వనస్థలిపురంలో ఘనంగా హాన్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** వినియోగదారులకు ప్రత్యేక ఆకర్షణ వనస్థలిపురం లోని హాన్స్ షాపింగ్ మాల్ తమ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. చీరలు, పురుషుల దుస్తులు, పిల్లల దుస్తులపై '1o1', '2o1' వంటి ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోంది. కిడ్స్ టీ-షర్టు రూ.149 నుంచే లభిస్తుండగా, వివిధ రకాల చీరలు రూ.499, రూ.899, రూ.999 ధరల శ్రేణిలో ప్రత్యేక ఆఫర్లతో విక్రయిస్తున్నారు. ఈ ఆఫర్లు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు సోనాపూర్ చౌదరి తెలిపారు. హాన్స్ షాపింగ్ మాల్ 5వ వార్షికోత్సవం.. దుస్తులపై భారీ ఆఫర్లు ను అందుబాటులో నెలకొల్పామని మా షాపింగ్ మాల్ విచ్చేసి కొనుగోలు చేయగలరని ఈ సందర్భంగా అన్నారు

# రాజకీయాలకతీతంగా కాలనీల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల చొరవ

**గడ్డం సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి లకు కృతజ్ఞతలు**

**ఉప్పల్, జూన్ 5, ప్రజా జ్యోతి:** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, రాంరెడ్డి నగర్, వాసవి నగర్ కాలనీలలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి రాజకీయాలకతీతంగా అపూర్వమైన మద్దతు లభించింది. గడ్డం సాయి కిరణ్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్,బీజేపీ సీనియర్ , స్థానిక కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు ఒక బృందంగా ఏర్పడి ప్రజా ప్రతినిధులను కలిసి సమస్యల తీవ్రతను వివరించారు.కాలనీ ప్రతినిధుల బృందం తొలుత గౌరవ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు (బీజేపీ) ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని, మూడు కాలనీలలో దీర్ఘకాలంగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యలపై ఒక సమగ్ర వినతిపత్రాన్ని (రిప్రెసెంటేషన్ ) అందజేసింది. దీనిపై ఎంపీ తక్షణమే స్పందించారు వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, వాసవి నగర్ పరిధిలో డ్రైనేజీ పనులను వెంటనే చేపట్టాలని ఆదేశిస్తూ, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎండి ) శ్రీ అశోక్ రెడ్డి, ఐఏఎస్ గారిని అడ్రస్ చేస్తూ అక్కడికక్కడే ఒక అధికారిక సిఫార్సు లేఖను వ్రాసి కాలనీ ప్రతినిధులకు



అందజేశారు.

**స్వయంగా రంగంలోకి దిగిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

అనంతరం, రాంరెడ్డి నగర్ వాసవి నగర్ కాలనీల్లోని అంతర్గత రోడ్ల నిర్మాణం, ఇతర డ్రైనేజ్ సమస్యలపై స్థానిక ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు (బిఆర్ఎస్) బండారు లక్ష్మారెడ్డి ని కాలనీ ప్రతినిధులు కలిశారు. సమస్యల తీవ్రతను, ముఖ్యంగా కాలనీల లో పెరుగుతున్న వాటర్ పొల్యూషన్ (తాగునీరు కలుషితం కావడం) ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కేవలం వినతిపత్రం తీసుకోవడమే కాకుండా తానే స్వయంగా కాలనీ ప్రతినిధులను వెంటబెట్టుకొని జలమండలి ఎండి కార్యాలయానికి తరలివెళ్లారు.ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన సిఫార్సు లేఖను, అలాగే తాను కూడా కొన్ని ప్రతిపాదనలతో కూడిన లేఖను ఎండి కి సమర్పిస్తూ. వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, వాసవి నగర్ కాలనీలలో కలుషిత నీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే తగిన చర్యలు తీసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఎలాంటి రాజకీయ వ్యత్యాసాలు చూపకుండా, సమన్వయంతో ప్రజల ఇబ్బందులను గుర్తించి ఒకే తాటిపైకి వచ్చి మద్దతు తెలపడం కాలనీల ప్రగతికి శుభసూచకమని కొనియాడారు.

?కాలనీ ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తక్షణమే లెటర్ ఇచ్చిన ఎంపీ ఈటల రాజేందర్ కు,స్వయంగా మాతో పాటు వచ్చి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,రామ్ రెడ్డి నగర్, వాసవి నగర్ కాలనీల తరఫున, స్థానిక ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ముఖ్య నాయకులు స్థానిక పెద్దలు పిసరి శంకర్, సుదర్శన్ రెడ్డి, ఆవుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా నగర్ కాలనీలో పాదయాత్ర.. ప్రజా సమస్యలపై అధికారులకు ఆదేశాలు

**మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్**

**అల్వాల్ , జూన్ 5 (ప్రజా జ్యోతి )** అల్వాల్ సర్కిల్ 191వ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఆల్వాల్ సాయిబాబా నగర్ కాలనీలో స్థానిక నివాసుల విజ్ఞప్తి మేరకు ప్రజా సమస్యల పరిశీలన కోసం పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో నెలకొన్న పలు మౌలిక వసతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. పాదయాత్ర సందర్భంగా కాలనీలోని పలు అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఈ రహదారుల కారణంగా ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివాసులు వివరించారు. దీనిపై స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్ల పునర్నిర్మాణ పనులను అత్యవసరంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత విభాగాలకు సూచించారు. అలాగే కాలనీలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని నివాసులు ఫిర్యాదు చేశారు. మురుగు నీరు సక్రమంగా వెళ్లకపోవడం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిశీలించిన అధికారులు అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ సందర్భంగా



కాలనీవాసులు కమ్యూనిటీ సెంటర్‌కు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాన్ని అభివృద్ధి చేసి పిల్లలు, మహిళలు, వృద్ధులు వినియోగించుకునే విధంగా వినోద కేంద్రం లేదా పార్కుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే ఈ పాదయాత్ర లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు శ్రీధర్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, శాలివాహన, వరుణ్ కుమార్, సుభాష్ రావు, సంజీవ్ రెడ్డి, ప్రణీత రెడ్డి, పద్మా రెడ్డి, లతా రెడ్డి, మల్లేశం, రవీందర్ రెడ్డి, జిగ్నేష్, రామ్ చంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, రాజా నరసింహ, శకుంతల నాయుడు, సందీప్ రెడ్డి, డి. స్వామి, దేవా, రమేష్, కొండల్ రెడ్డి, సంపత్ యాదవ్, చింటూ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ డీఈ మహేష్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్ సుజయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరి, స్ట్రీట్ లైట్ విభాగం ప్రతినిధి రమేష్‌తో పాటు శానిటేషన్ బృందానికి చెందిన అధికారులు కూడా పాల్గొని ప్రజలు లేవనెత్తిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మాచబొల్లారం 190, 191 డివిజన్ల ఇన్‌చార్జి, మాజీ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాదయాత్రకు కాలనీవాసుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ప్రజలకు నాణ్యమైన నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్ పూర్ లో 48 లక్షలతో మంచి నీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జూన్ 05 (ప్రజా జ్యోతి)** ప్రజలకు నాణ్యమైన నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్ పూర్ లోని శివాలయం నుండి హిమగిరి నగర్ రోడ్ నెంబర్ 7 వరకు నూతనంగా నిర్మించబోయే మంచి నీటి పైప్లైన్ పనులను 48 లక్షల నిధులతో నూతన మంచినీటి పైప్లైన్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్ని నిధులైన కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో ఏ ఒక్క కాలనీలో నీటి సమస్య లేకుండా నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని కాలనీలలో గతంలో వేసిన మంచినీటి పైపులైన్లు ధ్వంసం కావడం వల్ల కొన్ని కాలనీలకు నీటి సరఫరా నిలిచిపోయిందని, ఇకనుంచి అలాంటి సమస్య లేకుండా నూతన పైప్ లైన్లు వేసి ప్రజలకు నాణ్యమైన నీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే దానిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఎండి లక్ష్మి, డిజిఎం జోహార్ అలీ,నాయకులు బండ్లగూడ జాగిర్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గడ్డ డివిజన్లో విస్తృతంగా పర్యటించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్, జూన్ 5, ప్రజా జ్యోతి :** బీరప్ప గడ్డ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలో మరియు కళ్యాణపురి కాలనీలో 27 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న నూతన సీవరేజ్ పైప్ లైన్ పనులను మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారుల పర్యవేక్షణ పనుల సమయంలో తప్పనిసరిగా ఉండాలని, మాన్ హోల్స్ నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను కోరడం జరిగింది.అదేవిధంగా డిపార్ట్మెంట్ అధికారులు కాంట్రాక్టర్ పైప్ లైన్ నిర్మాణం పూర్తయిన వెంటనే రోడ్డు రెస్టోరేషన్ ని తప్పనిసరిగా చేసే విధంగా అధికారులు



పరిశీలించాల్సిందిగా కోరడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,బాలకృష్ణ గౌడ్,బంటి గౌడ్, చిన్న, ముత్యం నరేష్, సాయిరాం నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి సాబీర్ భాష, సుబ్బా రావు , ప్రసాద్, బాసిద్ భాయ్ , కళ్యాణ్ గురి కార్యదర్శి వికాస్, ఇంజనీర్ రాములు, లక్ష్మీ రాజ్యం, శ్రీకాంత్ ,బషీర్ అహ్మద్ , అశ్వక్, వసంత,లక్ష్మీ, మొదలగువారు పాల్గొన్నారు.

## స్టేషన్ రోడ్ కాలనీలో సీవరేజ్ పనుల పరిశీలన

**కొత్త సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసుల విజ్ఞప్తి**



**అల్వాల్, జూన్ 5 (ప్రజా జ్యోతి )** అల్వాల్ పరిధిలోని స్టేషన్ రోడ్ కాలనీలో కొనసాగుతున్న భూగర్భ మురుగు కాలువ (సీవరేజ్) పైప్‌లైన్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) ప్రతినిధి శేఖర్‌తో పాటు యాదగిరి, జార్జ్, అరుణ్, సాజిద్ తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు. కాలనీలో ప్రస్తుతం చేపడుతున్న సీవరేజ్ లైన్ పనుల పురోగతిని పరిశీలించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో రహదారులు దెబ్బతిన్నాయని, సీవరేజ్ పనులు పూర్తయిన అనంతరం వెంటనే కొత్త సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉండటం, గుంతలు ఏర్పడటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసుల సమస్యలను శ్రద్ధగా విన్న శాంతి శ్రీనివాస్ రెడ్డి, వారి విజ్ఞప్తిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం తమ ప్రధాన లక్ష్యమని, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని కాలనీలోని పలు సమస్యలను మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## హౌసింగ్ రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

**హౌసింగ్,రెవెన్యూ శాఖలకు సంబంధించిన పలు అంశాలపై చర్చ**



**ఉప్పల్,జూన్ 5, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన హౌసింగ్ రెవెన్యూ శాఖల పరిధిలో ఉన్న పలు అభివృద్ధి, ప్రజా సమస్యల అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు గృహ వసతి కల్పన, పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ సమస్యల పరిష్కారం,భూ సంబంధిత అంశాలు, రెవెన్యూ సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన వినతులపై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి గా ముష్యం శ్రీనివాస్ నియామకం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఉప్పల్, జూన్ 5, మన ప్రజాశక్తి :** ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత వేగం చేకూర్చే లక్ష్యంతో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా ముష్యం శ్రీనివాస్ ను నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉండి, డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ముష్యం శ్రీనివాస్ పార్టీ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తూ పార్టీ కోసం కృషి చేస్తానని తెలిపారు.

## జడ్చర్ల లో సీఎం సభలో పాల్గొన్న సర్పంచ్ గబ్రు చౌహాన్,కాంగ్రెస్ నాయకులు



**కొత్తూర్ జూన్ 05 (ప్రజా జ్యోతి)** జడ్చర్లలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలం సిడి తండా సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సభ విజయవంతం కావడానికి తాండ నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతును చాటారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్,మాజీ ఎంపీపీ బుజ్జి బాబు,డిప్యూటీ సర్పంచ్ రవీందర్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ రూప్సింగ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్ నాయక్,మెగావత్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడండి

----రంగారెడ్డి జిల్లా జడ్జి అపర్ణదేవి

రాజేంద్రనగర్ కోర్టు ఆవరణలో ఘనంగా పర్యావరణ దినోత్సవం

కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా జడ్జి అపర్ణ దేవి



**రాజేంద్రనగర్, జూన్ 05 (ప్రజా జ్యోతి)** ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడండి అని రంగారెడ్డి జిల్లా జడ్జి అపర్ణదేవి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బందితో కలిసి జిల్లా చర్చి అపర్ణ దేవి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరు తల ఒక మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ మూడు మొక్కల చొప్పున నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు శ్రీనివాస్, సుచరిత, నర్మద, నరేష్, ఉదయ్ నాయక్, రత్నకుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, కార్యదర్శి నరసకార్యదర్శి అనితా రాణి, కోర్టు సిబ్బంది వెంకట రంగారెడ్డి, ఆషమ్ అలి, సునీత, నరేష్ గౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగయత్ రైతు సంఘం నాయకుల సమావేశం

ఎం ఎం సి  కార్యాలయ భూమి పూజ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి భగయత్లో గల సమస్యలపై వినతి పత్రం పై చర్చ



**ఉప్పల్, జూన్ 5, ప్రజా జ్యోతి :** ఉప్పల్ బగాయత్ రైతు సంఘం నాయకులు సమావేశమయ్యారు ఈ సమావేశంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ పూజా కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్న సందర్భంగా, ఉప్పల్  బగాయత్ రైతు సంఘం నాయకులు ప్రతినిధులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ, ఉప్పల్ బగాయత్ ప్రాంతానికి సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, అలాగే హెచ్ఎండీఏ వారు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వినతిపత్రం ఇవ్వడంపై చర్చించారు ఈ కార్యక్రమంలో దుబ్బ నరసింహారెడ్డి మేకల శివారెడ్డి చల్ల రాజిరెడ్డి గోనె ప్రభాకర్ చల్ల వీరారెడ్డి మేకల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేడే సీఎం చేతుల మీదుగా అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 05 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రానికి మణిహారంగా నిలువబోతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కోహెడ గ్రామపంచాయతీలో నేడు 2284.32 కోట్ల రూపాయల నిధులతో అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆయన చేతుల మీదుగా నేడు ఘనంగా శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోహెడకు విచ్చేసి శంకుస్థాపనకు చురుకుగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రబాబు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి, భువనగిరి పార్లమెంట్ శాసనసభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్ రెడ్డి రామ్ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ఎల్బీనగర్ డిసిపి అనురాధ, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి గణన

ఒక కుటుంబం ఓట్లు ఒకే బూతులో ఉండాలి.!

జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

ఓటరు జాబితా సమగ్ర సవరణ పారదర్శకంగా ఉండాలి.!

ూ×= పై అవగాహన బిఎల్ఓలకు మార్గదర్శకాలు: జిల్లా కలెక్టర్

సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు




**ఇబ్రహీంపట్నం జూన్ 5 ప్రజాజ్యోతి:** ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డితో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ూ×= పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి గణన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) వివరాలను పరిశీలించి అర్హులైన ఓటర్ల ముసాయిదా జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. హేతుబద్ధీకరించిన ముసాయిదా ఓటరు జాబితాను జూలై 31న ప్రచురించనున్నట్లు తెలిపారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించి, సెప్టెంబర్ 28లోపు వాటిని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ కేంద్ర పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటరు గుర్తింపు కార్డు ఉండాలని, ఒకటి కంటే ఎక్కువ కార్డులు కలిగి ఉన్నవారు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మరణించిన వ్యక్తుల పేర్లు తుది జాబితాలో ఉండకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించిన బీఎల్వోలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చిరునామా మార్పులు, వివరాల సవరణలు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత ఇంటింటి గణన సందర్భంగా ఫారం-6 మరియు డిక్లరేషన్ ఫారం ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ల వివరాల పరిశీలన, ఫారాల పూరణకు టోల్ ఫ్రీ నంబర్ 1950, ఓటర్ పోర్టల్ మరియు ఈసీఐనెట్ (జుజ×చీజు) యాప్ సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి బూత్ స్థాయి అధికారులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు సరిత, జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలిసి పని చేద్దాం-కాషాయ జెండా ఎగరేద్దాం

పెద్దపల్లి జిల్లా బిజెపి కార్యకర్తల ప్రశిక్షణా తరగతుల్లో కార్యకర్తలకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపు

తెలంగాణలో రాబోయేది మన ప్రభుత్వమేనని  ధీమా



**శేరిలింగంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లోని విజయ ఫామ్ హౌస్ లో 48 గంటల పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు  జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రాశిక్షణ తరగతులు నిర్వహించారు. గురువారం ఈ ప్రశిక్షణా తరగతుల్లో పాల్గొని క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం పై కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయ  ఎమ్మెల్సీ మల్క కొమురయ్య. మన ప్రధాని మోదీ తనదైన ప్రజారంజక పాలనతో 12 ఏళ్ల నెహ్రూ రికార్డులను బ్రేక్ చేశారు.దేశం గర్వించదగిన స్థాయిలో పరిపాలన అందిస్తూ..ప్రజా అతిక ఎదుగుదల కోసం పని చేస్తున్న ఘనత ప్రధాని మోదీ దే

కరప్షన్ లేని పాలనాతీరు, కెబినెట్ మంత్రుల పనితీరే మూడోసారి కేంద్రంలో బీజేపీని అధికారంలోకి తెచ్చింది.ప్రపంచమే నివ్వేరా పోయేలా దేశ రక్షణ పాలనా సాగిస్తున్న మోదీ ని ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలాను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని తెలిపారు.అప్పుడే ప్రజలకు కేంద్రం ప్రభుత్వం ఎం చేస్తుందో అర్థం అవుతోంది.

అన్ని అనుకూల పరిస్థితులు తెలంగాణలో బిజెపి గెలుపు అవకాశాలు ఉన్నాయి.ప్రతి కార్యకర్త అ విషయం గమనించి అంకిత భావంతో పని చేయాలి.అప్పుడే క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలపడితేనే అధికారం అందుకునే ఛాన్స్ ఉంది

తెలంగాణను గత బి.ఆర్.ఎస్ కాళేశ్వరం పేరుతో దోచింది.ఇపుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది  వేళ్ళకు ఒక విజన్ లేదు.. ఎగ్జిక్యూషన్ లేదు అని అన్నారు.కనీసం కేంద్రం ప్రభుత్వం ఇచ్చే ఫండ్స్ కి మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ పాలనా ఉన్నది

అంతెందుకు సోలార్ పుంపుసెట్లకు డబ్బులు లేని పరిస్థితి సంక్షేమం ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ధనాన్ని దోచేస్తుంది.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఖర్చులు పెరిగాయి తప్పితే మిగులు లేనే లేదు.కనీసం ఉద్యోగుల జీతాలు కూడా సరిగా ఇవ్వలేని పరిస్థితి చేసిందని అన్నారు.

ప్రజాక్షేత్రంలోకి వెళ్ళండి... రాష్ట్రంలో ఉన్న ఈ అనుకూల పరిస్థితిని మనమంతా సద్వినియోగం చేసుకోవాలి

కేంద్రం ప్రభుత్వ పథకాలను సరిగా ప్రజల్లోకి తీసుకెల గలిగితే వచ్చేది మన ప్రభుత్వమే

మన కొరకు మన పిల్లల భవిష్యత్ కొరకు బిజెపి ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది

మహిళలు ఈసారి మరింత అంకిత భావంతో పని చేయాలి ఎందుకంటే మీకోసమే 33% రిజర్వేషన్ రాబోతున్నాయి.కార్యకర్తలే పార్టీ కి పట్టుకొమ్మలు కావున మనమంతా కలిసి పని చేస్తే వచ్చే ఎన్నికల్లో గెలుపు ఈజీ అవుతుంది అని తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే కాలే యాదయ్య

మొయినాబాద్లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

86 మంది లబ్ధిదారులకు రూ.74.61 లక్షల ఆర్థిక సహాయం

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యం

రైతు వేదికలో ఘనంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం

ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : కాలే యాదయ్య



**మొయినాబాద్ :జూన్ 5(ప్రజా జ్యోతి)** పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని రైతు వేదికలో మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కాలే యాదయ్య లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా 64 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.64,01,024 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అలాగే 22 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.10,60,000 విలువైన చెక్కులను అందజేశారు. మొత్తంగా 86 మంది లబ్ధిదారులకు రూ.74,61,024 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన

---శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్

శంషాబాద్ లోని ఇంద్ర నగర్ దొడ్డిలో బడిబాట కార్యక్రమం

డోర్ టు డోర్ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రాధాన్యతను వివరించిన ఎంఈఓ లక్ష్మణ్ నాయక్




**రాజేంద్రనగర్, జూన్ 05 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన చేయడం జరుగుతుందని శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఇందిరా నగర్ దొడ్డిలోని ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట  కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి పాల్గొని డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తున్న విద్య ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం, నిష్ణాతులు  గల ఉపాధ్యాయులచే బోధన జరుగుతోందని అన్నారు.2 జతలు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్ లతో పాటు ఉచిత మధ్యాహ్న భోజనం, అల్పాహారం, రాగి జావ, వారానికి 3 గుడ్లు  ఇవ్వడం  జరుగుతుంది అని  తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బట్టి విధానం కాకుండా టిఎల్ఎం తో ఆడుతూ పాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తూ విద్యార్థుల లోని  ప్రతిభను వెలికి తీసేందుకు వివిధ రకాల శారీరక, మానసిక  అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. విశాలమైన  గదులు, ఆట స్థలం, యువ ఉపాధ్యాయులు గల మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఇందిరా నగర్ దొడ్డిలోని పాఠశాలలో విద్యార్థులు చేర్చి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. 8 మంది చిన్నారులను 1 వ తరగతిలో చేర్పించి కార్యక్రమం విజయవంతం  చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ నీల్.. ప్రచారం ఫుల్..!






- అనుమతులు రాకముందే అడ్మిషన్ల వేట
- భారీ హోర్డింగ్‌లతో తల్లిదండ్రులకు గాలం
- గుర్తింపు లేకున్నా విద్యార్థుల చేరికలపై హడావిడి
- అనుమతులు లేని స్కూళ్లలో పిల్లలను చేర్పించొద్దు
- చేవెళ్ల ఎంఈవో పురం దాస్

**చేవెళ్ల, జూన్ 5 (ప్రజా జ్యోతి):** విద్యాశాఖ నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే ఓ ప్రైవేట్ పాఠశాల అడ్మిషన్ల కోసం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తుండటం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో చర్చనీయాంశంగా మారింది. వికారాబాద్ రోడ్ చేవెళ్లలోని కావడి కిస్టరెడ్డి నగర్ లో నూతనంగా నిర్మించిన బచ్పన్ పాఠశాలకు ఇప్పటివరకు అధికారిక అనుమతులు లేనప్పటికీ, భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, ఆకర్షణీయ ప్రకటనలతో విద్యార్థుల చేరికలకు గాలం వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థుల అడ్మిషన్ల కోసం విస్తృత ప్రచారం చేపట్టడం, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు భారీ ఎత్తున హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం స్థానికంగా విమర్శలకు దారితీస్తోంది. విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంబంధిత అనుమతులు, గుర్తింపు, మౌలిక వసతుల ధ్రువీకరణ పూర్తయిన తర్వాతే విద్యాసంస్థలు విద్యార్థుల చేరికలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే అనుమతులు రాకముందే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించడం నిబంధనల ఉల్లంఘనేనని విద్యాశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా పాఠశాలకు అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకోకుండా కొందరు తల్లిదండ్రులు ప్రచారాన్ని చూసి ఆకర్షితులయ్యే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. గుర్తింపు లేని విద్యాసంస్థల్లో పిల్లలను చేర్పిస్తే భవిష్యత్తులో విద్యార్థుల విద్యా పరమైన ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ విషయమై మండల విద్యాధికారి పురం దాస్‌ను వివరణ కోరగా, సంబంధిత బాచ్పన్ పాఠశాలకు ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు మంజూరు కాలేదని స్పష్టం చేశారు. అనుమతులు లేని పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తేలితే విద్యాశాఖ పరంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం..!

- 120 మైక్రాన్ల లోపు కవర్లకు నో
- ప్రత్యేక తనిఖీలకు మున్సిపాలిటీ సిద్ధం
- ఉల్లంఘనలకు భారీ జరిమానాలు.. లైసెన్సుల రద్దుకు హెచ్చరిక






**చేవెళ్ల, జూన్ 5 (ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు చేవెళ్ల మున్సిపాలిటీ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్ల వినియోగం, నిల్వ, విక్రయాలపై పూర్తి నిషేధం అమల్లో ఉందని మున్సిపల్ కమిషనర్ యాదగిరి తెలిపారు. పట్టణంలోని కిరాణా దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, ఇతర వాణిజ్య సంస్థల్లో ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను నిల్వ ఉంచినా, విక్రయించినా, వినియోగించినా భారీ జరిమానాలు విధించనున్నట్లు హెచ్చరించారు. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా డ్రైనేజీలు మూసుకుపోవడం, వర్షపు నీరు నిలిచిపోవడం, పారిశుధ్య సమస్యలు తలెత్తడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. అంతేకాకుండా భూగర్భ జలాలు కలుషితమవడం, పశువులు ప్లాస్టిక్ తిని మృత్యువాత పడడం, ప్లాస్టిక్ దహనం వల్ల విషవాయువులు విడుదలై ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారులు దుకాణాల వద్ద 'నో ప్లాస్టిక్' బోర్డులు ఏర్పాటు చేయాలని, వినియోగదారులను వస్త్ర సంచులు, జూట్ బ్యాగులు, కాగిత సంచులు వాడేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత చేవెళ్ల లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాగ్రత్త.. జరిమానా తప్పదు! నిషేధిత ప్లాస్టిక్ కవర్ల నిల్వ, విక్రయం, వినియోగం చేసిన వారిపై మున్సిపల్ చట్టాల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు పునరావృతమైతే ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసే చర్యలు చేపట్టనున్నట్లు కమిషనర్ యాదగిరి స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయండి

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** ఈ నెల 8వ తేదీన సాయంత్రం 5:00 గంటలకు మియాపూర్‌లో రూ.161 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజతో పాటు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బండి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం మియాపూర్‌లోని స్థలాన్ని పరిశీలించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ చల్ల నర్సింహా రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## అక్రమ నీటి తరలింపు పైప్లైన్ ధ్వంసం చేసిన అధికారులు



**మేడ్చల్, మే 5 (ప్రజాజ్యోతి):** పూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని శామీర్ పేట చెరువులో నుండి అక్రమంగా భారీ కాలువ తవ్వి పైప్ లైన్ ద్వారా నీటిని తరలిస్తున్న ఓ ప్రయివేట్ వ్యక్తికి చెందిన పైప్ లైన్ ను ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. ఇరిగేషన్,రెవెన్యూ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా శామీర్ పేట పెద్ద చెరువు నుండి ఓ ప్రయివేటు వ్యక్తి నీటిని తరలిస్తున్నారన్న స్థానికుల ఫిర్యాదు మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ చందన్ రెడ్డి, జీపీఓ సునీత, ఇరిగేషన్ ఇన్స్పెక్టర్ ఈర్షద్, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా ప్రయివేట్ వ్యక్తి తన వ్యవసాయ క్షేత్రంలోకి వేసిన పైప్ లైన్ నిర్మాణాలను పరిశీలించి ధ్వంసం చేశారు.

## వాసవి మాతకు జేష్ఠ అధికమాస వాయనం



**అల్వాల్, జూన్ 5 : (ప్రజా జ్యోతి)** అల్వాల్ పట్టణ పరిధి శ్రీ సాయిసూర్య ఫేస్ - 2 కాలనీలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతా దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య అధిక వాయినం కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ నిర్వాహకులు శ్రీ వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆర్యవైశ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని 33 రకాల తీపి, తినుబండారాలతో అధిక జ్యేష్ఠమాస వాయనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక హారతులు ఇచ్చారు. అనంతరం తీర్థప్రసవాలతో పాటు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్రికా విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సమన్వయ సమావేశం



**శేరిలింగంపల్లి, జూన్ 05 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పత్రికా విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన జట్ల ఫిక్చర్స్, మ్యాచ్ షెడ్యూల్ ఖరారు కార్యక్రమం శుక్రవారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని మినీ హాల్‌లో జరిగింది. సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు చెందిన రిపోర్టర్లు, జట్ల కెప్టెన్లు ప్రతినిధులు హాజరయ్యారు.పత్రికా విలేకర్ల లో క్రీడా స్ఫూర్తి, పరస్పర స్నేహభావం,ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే 10 జట్లకు సంబంధించిన డ్రా నిర్వహించి మ్యాచ్‌ల ఫిక్చర్స్‌ను ఖరారు చేశారు. పోటీలను నాకౌట్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో జట్లకు బైలు కూడా నిర్ణయించారు.ఈ సందర్భంగా జట్ల కూర్పు, ఆటగాళ్ల జాబితా, జెర్సీ మరియు లోయర్ సైజులు, డ్రెస్ కలర్స్, మ్యాచ్‌ల నిర్వహణ సమయాలు, గ్రౌండ్ ఏర్పాట్లు, అంపైరింగ్ తదితర అంశాలపై చర్చించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు మీడియా ప్రతినిధుల నుంచి పలు సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో మ్యాచ్‌ల కోసం ఉపయోగించే బాల్, జట్ల డ్రెస్ కలర్స్, పోటీల నిర్వహణకు సంబంధించిన ఇతర అంశాలపై కూడా చర్చించారు.మీడియా ప్రతినిధులు,పోలీసు శాఖ మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు రిపోర్టర్లలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే వేదికగా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిలవనుందని డీసీపీ సంజీవ్ తెలిపారు.

## మేస్త్రీలు సెంట్రింగ్ కార్మికులు కలిసి పనిచేస్తేనే నగరాభివృద్ధి



**ఉప్పల్, జూన్ 5, ప్రజా జ్యోతి :** భవన నిర్మాణ కార్మిక సంఘం ట్రేడ్ యూనియన్ నాచారం డివిజన్‌కు చెందిన యూనియన్ నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, ఈ నెల 8వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ఆత్మగౌరవ సభకు మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, గృహ నిర్మాణ రంగంలో మేస్త్రీల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. "మేస్త్రీ హఠావో" వంటి నినాదాలు సమంజసం కావని, మేస్త్రీలు, సెంట్రింగ్ కార్మికులు నిర్మాణ రంగ కార్మికులంతా కలిసికట్టుగా పనిచేస్తేనే నగర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే, యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మగౌరవ సభకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, సభ విజయవంతం కావడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు పీవీ సుబ్బారావు, యూనియన్ అధ్యక్షులు టి. కృష్ణ, ఉపాధ్యక్షులు కుంచాల శ్రీనివాసరావు, దిండి శీను, ప్రభాకర్, ఎం. మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మర్ ఇస్లామిక్ తాలీమ్ క్యాంప్ ముగింపు

మస్జిద్-ఏ-కుతుబ్ షాహీ సమ్మర్ క్యాంప్ విజయవంతం



**ఉప్పల్,జూన్ 5 ప్రజా జ్యోతి :** రామంతాపూర్‌లోని మస్జిద్-ఎ-కుతుబ్ షాహి ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ ఇస్లామిక్ తాలీమ్ క్యాంప్--2026 విజయవంతంగా ముగిసింది. మే 1 నుండి జూన్ 4 వరకు జరిగిన ఈ శిబిరంలో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని ఇస్లామీయ విలువలు, ఖుర్‌ఆన్ పఠనం, నమాజ్ ప్రాముఖ్యత, ఇస్లామీయ నైతిక బోధనలు మరియు మంచి ప్రవర్తనకు సంబంధించిన అంశాలను అభ్యసించారు. శిబిరం ముగింపు సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు నిర్వాహకులు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా పిల్లల్లో ఆధ్యాత్మిక, నైతిక విలువలను పెంపొందించడమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పిల్లలు నేర్చుకున్న ఇస్లామిక్ విద్యను తమ దైనందిన జీవితంలో ఆచరించాలని, సమాజానికి ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగాలని పెద్దలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షుడు ఎం.డి. తౌఫీక్, జనరల్ కార్యదర్శి జహంగీర్ పాషా, మసీదు కమిటీ సభ్యులు, మస్జిద్ ఇమామ్ హాఫిజ్ మొహమ్మద్ రషీద్ ఉర్ రహ్మాన్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ శిబిరం ద్వారా పిల్లల్లో మతపరమైన అవగాహనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలుసామాజిక బాధ్యతలపై చైతన్యం పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## డీజీపీ సి.వి. ఆనంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జి.హరిప్రకాశ్




**అల్వాల్ జూన్ 5: (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీవీ . ఆనంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జూన్ 5న ప్రముఖ , సామాజిక కార్యకర్త జి. హరిప్రకాష్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జి. హరిప్రకాశ్ మాట్లాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, సమర్థవంతమైన నాయకత్వంతో ముందుకు నడిపిస్తున్న సి.వి. ఆనంద్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆధునిక సాంకేతికతను వినియోగించి పోలీసింగ్‌లో వినూత్న మార్పులు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రజల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో స్పందిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచిన అధికారిగా సి.వి. ఆనంద్ ప్రత్యేక గుర్తింపు పొందారని హరిప్రకాశ్ అన్నారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. డీజీపీ సి.వి. ఆనంద్ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ తెలంగాణ రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించాలని హరిప్రకాశ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాలు



**ఉప్పల్, జూన్ 5, ప్రజా జ్యోతి :** 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాల సందర్భంగా, జాతీయ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు రామంతపూర్‌లో "ఏక్ పెడ్ మా కే నామ్" (ఒక మొక్క అమ్మ పేరుతో) వృక్షారోపణ కార్యక్రమం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రామంతపూర్ మెయిన్ రోడ్‌లోని కట్ట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని జగదీష్,తిండేరు హనుమంతరావు, సంకురి కుమార్ స్వామి, వేముల తిరుపతయ్య, దయాకర్ రెడ్డి, ఉప్పలయ్య, స్వర్ణ షిండే, అంజయ్య పటేల్, చంద్రమౌళి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పా సెంటర్స్‌లో తనిఖీలు

**500 మంది పోలీసులతో 113 స్పా సెంటర్లపై ఏకకాలంలో దాడులు**
**స్పా సెంటర్ల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఫోకస్**
**కస్టమర్ల వివరాల రిజిస్టర్లు నిర్వహించని పలు స్పా సెంటర్లు గుర్తింపు**
**నిబంధనల ఉల్లంఘనలపై నిర్వాహకులను ప్రశ్నిస్తున్న పోలీసులు**
**స్పా సెంటర్లకు భవనాలు అద్దెకు ఇచ్చిన యజమానులపైనా విచారణ**
**భవనాల్లో ఏం జరుగుతుందో పట్టించుకోని ఓనర్లపై పోలీసుల ఆరా**
**అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా సమాచారం ఇవ్వని భవన యజమానులు**
**కమిషనరేట్ వ్యాప్తంగా కొనసాగుతున్న విస్తృత తనిఖీలు**
**స్పా సెంటర్ల కార్యకలాపాలపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేస్తున్న పోలీసులు**











**హైదరాబాద్ జూన్ 05 ( ప్రజా జ్యోతి )** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పలు స్పా సెంటర్లపై పోలీస్ బృందాలు శుక్రవారం ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. దాదాపు 500 మంది పోలీసులు.బృందాలుగా ఏర్పడి 113 స్పా సెంటర్లపై ముకుమ్మడిగా తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పలు స్పా సెంటర్లలో అక్రమాలతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కస్టమర్లకు సంబంధించిన డేటా రిజిస్టర్‌ను సైతం స్పా సెంటర్ నిర్వాహకులు మెయింటెయిన్ చేయడం లేదని గుర్తించారు. అలాగే స్పా సెంటర్లకు రెంటుకు ఇస్తున్న ఓనర్లను కూడా ఈ సందర్భంగా పోలీసులు విచారించారు.మసాజ్ సెంటర్స్.. ఇటీవలి కాలంలో వ్యభిచారానికి అడ్డాగా మారుతున్నాయి. పైకి మసాజ్ సెంటర్, స్పా పేరిట బోర్డులు పెట్టి లోపల యథేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే మసాజ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.
పోలీసులు ఎప్పటికప్పుడు దాడులు చేస్తున్నప్పటికీ మసాజ్ సెంటర్ల ఆగడాలకు ఫుల్ స్టాప్ పడటం లేదు. ఈ క్రమంలో హైదరాబాద్ పోలీసులు మసాజ్ సెంటర్లపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే మసాజ్ సెంటర్లు, స్పాల ఆట కట్టించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు.
మసాజ్ సెంటర్ల నిర్వహణ విషయంలో ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నాయని, ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.
స్పా సెంటర్ల నుంచి రెంట్ తీసుకోవడం తప్ప అందులో ఏం జరుగుతుందో కూడా ఓనర్లు పట్టించుకోవడం లేదని పోలీసుల విచారణలో బహిర్గతమైంది. కొన్ని స్పా సెంటర్లలో అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించి కూడా.. ఇంటి ఓనర్లు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని పోలీసులు గుర్తించారు. నగరంలోని స్పా సెంటర్ల భారీగా ఉన్నాయి. వీటిలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ అడపాదడపా పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో ఆయా ఫిర్యాదుల మేరకు పోలీసులు దాడులు చేస్తున్నారు.
ఈ సందర్భంగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కానీ నగరంలో ఒకే సారి భారీగా స్పా సెంటర్లపై పోలీసులు ఏకకాలంలో దాడులు చేయడం ఇదే ప్రథమం అనే చర్చ నడుస్తుంది. అలాగే స్పా సెంటర్ల నిర్వహణ విషయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు. స్పా ముసుగులో అసాంఘిక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా వీటికి అడ్డుకట్ట వేయవచ్చని పోలీసులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# పుప్పాలగూడలో హైడ్రా భారీ ఆపరేషన్





**200 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్**
**రూ. 30 వేల కోట్ల విలవైన భూమిని కాపాడిన హైడ్రా**
**హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా రక్షణ చర్యలు**
**250 కోట్ల సంవత్సరాల చరిత్రను కాపాడిన హైడ్రా**
**ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి హైడ్రా నీరాజనం**

**రాజేంద్రనగర్, జూన్ 05 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ప్రకృతిని పరిరక్షిస్తూ చారిత్ర రాళ్ల గుట్టలతో పాటు.. ఆతి పురాతన రాతి గుహలు, వాటి మధ్యన ఉన్న చెట్టూ.., చేమను హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ - ఖాజాగూడ సరిహద్దుల్లో శుక్రవారం 198 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 250 కోట్ల సంవత్సరాల చారిత్రక రాళ్ల గుట్టలు కూడా ఉన్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎం డీ ఏకు కేటాయించిన 200ల ఎకరాలు కూడా ఉన్నాయి. చారిత్రక గుట్టలను కాపాడాలని కోరుతూ దశాబ్దాలుగా సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు పోరాడుతున్నారు. హైకోర్టును కూడా వీరు ఆశ్రయించారు. ఈ మేరకు రాతి గుట్టలతో పాటు.. ప్రభుత్వ భూమిని కాపాడాలని 2019లో మున్సిపల్, రెవెన్యూ శాఖలకు హైకోర్టు ఆదేశించింది. హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడం జాప్యం కావడంతో కబ్జాలకు ఆస్కారం ఇచ్చినట్టయ్యింది. ఇదే విషయాన్ని సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో గతంలోనే పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకుని శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ భూమి విలువ రూ. 30వేల కోట్లు వరకూ ఉంటుందని అంచనా.



**రెవెన్యూ రికారక్డుల మేరకు**
సర్వే నంబరు 452/1 లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అలాగే 454/1 సర్వే నంబరులో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మొత్తం 293.05 ఎకరాలు కాగా.. ఇందులో 263.05 ఎకరాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎండీఏకు కేటాయించింది. రెండు గ్రామాల మధ్య ఓవర్‌ల్యాప్ ఇష్యూలతో 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. దీంతో హెచ్ ఎం డీఏకు 200ల ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఇవే చారిత్రక గుట్టల ప్రాంతంలో వివిధ దేవాలయాలకు 5 ఎకరాలు కేటాయించగా.. దర్గాకు 5 ఎకరాలు అప్పజెప్పినట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఇలా ఎవరికి కేటాయించిన భూములు పోగా.. 200 ఎకరాల హెచ్ ఎం డీ ఏ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు కోరిన విధంగా అక్కడ చారిత్రక బండ రాళ్లను కూడా హైడ్రా కాపాడినట్టయ్యింది. మంచి వ్యూ పాయింట్‌తో ..ఎంతో ఎత్తుగా.. సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, 250 కోట్ల సంవత్సరాల చరిత్ర గల కొండలను కాపాడి ప్రకృతిని పరిరక్షించారంటూ రాక్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాను కొనియాడారు. రాళ్ల గుట్టలతో పాటు పలు ఆలయాలున్న చారిత్రక స్థలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాపాడిన హైడ్రా కు ప్రజలతో పాటు భక్తులు, పర్యావరణ ప్రేమికులు అభినందనలు తెలిపారు. దశాబ్దాల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవను అభినందించారు. ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒక పక్క ఎత్తైన కొండ.. దిగువ భాగంలో ఉన్న భగీరథమ్మ చెరువు సిద్ధమైతే.. ప్రముఖ పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతుందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో కూలీ మృతి

**మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం**

**మొయినాబాద్ :జూన్ 5:( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వీరవల్లి లక్ష్మణ్ రావు (50) ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం, వీరవల్లి సీతామహాలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె భర్త లక్ష్మణ్ రావు జూన్ 4న మధ్యాహ్నం సమయంలో పొలంలో పని చేస్తుండగా ట్రాక్టర్ నడిపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి కిందపడగా, ట్రాక్టర్ అతని పైనుంచి వెళ్లినట్లు తెలిసింది. దీంతో అతని కాళ్లు, నడుము భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన లక్ష్మణ్ రావును కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం భాస్కర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నప్పటికీ, పరిస్థితి విషమించి అదే రోజు రాత్రి మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

## యువకుడి ప్రాణాలు కాపాడిన బ్లూ కోల్ట్స్ హోంగార్డులు

**అభినందించిన ఫ్యూచర్ సిటీ కమీషనర్ తరుణ్ జోషి**
**బ్లూ కోల్ట్స్ హోంగార్డులకు పలువురి ప్రశంసలు**



**ఇబ్రహీంపట్నం జూన్ 5 ప్రజాజ్యోతి:** ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న యువకుడి ప్రాణాలు కాపాడిన బ్లూ కోల్ట్స్ హోంగార్డులు ఫ్యూచర్ సిటీ కమీషనర్ తరుణ్ జోషి అభినందించారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం చెరువులో ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న యువకుడి ప్రాణాలు బ్లూ కోల్ట్స్ హోంగార్డులు కాపాడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మంచాల మండలం, జపాల గ్రామానికి చెందిన రమేష్ మే 21 రాత్రి సమయంలో డయల్-100కు కాల్ చేసి, తన కుమారుడు శ్యామ్ కుమార్ ఇబ్రహీంపట్నం చెరువు వద్ద ఆత్మహత్యకు యత్నిస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన బ్లూ కోల్ట్స్ సిబ్బంది చెరువు వద్దకు చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించగా, చెరువు అంచున తీవ్ర మనోవేదనతో ఉన్న శ్యామ్ కుమార్ ను దగ్గరకు వెళ్లగా, ఎవరూ తన దగ్గరకు రావద్దని, వస్తే చెరువులో దూకుతానని హెచ్చరించాడు. చాకచక్యంగా వివరించిన పోలీసులు అతనిని ప్రాణాలతో కాపాడారు.

**సేవా భావానికి ఇది నిదర్శనం...**
విధి నిర్వహణలో ఉన్న బ్లూ కోల్ట్స్ హోంగార్డులు మొహన్‌దాస్, మోహన్ నాయక్ చాకచక్యంగా వ్యవరించి సహనంతో, మానవీయ దృక్పథంతో అతనితో మాటలు కలిపి ధైర్యం చెబుతూ, అదే సమయంలో స్థానికుల సహాయంతో మరో వైపు నుండి జాగ్రత్తగా అతని వద్దకు చేరుకొని, యువకుడిని సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. ఈ సందర్భంగా హోంగార్డులు మొహన్‌దాస్, మోహన్ నాయక్ లు సాహసోపేతంగా ప్రదర్శించిన తీరు, అప్రమత్తత, మానవీయ దృక్పథాన్నికి స్పందించిన, ఫ్యూచర్ సిటీ కమీషనర్ తరుణ్ జోషి శుక్రవారం తన ఛాంబర్ లో అభినందించారు. కాగా ఇది తెలంగాణ పోలీసుల సేవా భావానికి నిదర్శనం అని పేర్కొన్నారు. "ఒక కాల్ -- ఒక స్పందన -- ఒక ప్రాణం రక్షణ". అత్యవసర సమయంలో డయల్-100కు కాల్ చేస్తే ప్రాణాలు కాపాడవచ్చని ఈ ఘటన మళ్లీ రుజువు చేసింది.

## అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి భారీగా తరలిరండి

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పిలుపు**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 05(ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కోహెడ గ్రామపంచాయతీ పరిధిలో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం జరగబోయే అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పిలుపునిచ్చారు. బ్రాహ్మణపల్లి పరిణయ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లను అందిస్తున్నారని, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా బస్సులో ప్రయాణాన్ని కలిగించారని, అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల లోపు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నారన్నారు.ఇవే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని వాటన్నిటిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి గడపకు చేర్చేలా చూడాలన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. నేడు కోహెడలో తెలంగాణకు మణిహారంగా నిలవబోతున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో విచ్చేయాలని పిలుపునిచ్చారు. రైతులందరికీ మేలు చేకూర్చే ఈ పండ్ల మార్కెట్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ ధనరాజ్ గౌడ్, టి పి సి సి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, మాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ, తుర్కయంజాల్ 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓర్సు శ్రీనివాస్, 53వ డివిజన్ తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ కోసిక ఐలయ్య, మెత్తరి దర్శన్, శేఖర్ గౌడ్, కాకుమాను సునీల్, అమరేందర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, గుడ్ల అర్జున్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క భవిష్యత్ తరాలకు ఒక గొప్ప బహుమతి

**జిహెచ్ఎంసి 53 56 డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 05 (ప్రజాజ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ "ఏక్ పేడ్ మా కే నామ్" (అమ్మ పేరు మీద ఒక మొక్క) పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జన చైతన్య కాలనీ అయ్యప్ప గుడి వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిహెచ్ఎంసి 53,56 డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో వాతావరణ మార్పులు, కాలుష్యం, అడవుల నరికివేత ప్రధానమైనవి. వీటి ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు పెరగడం, నీటి కొరత, ప్రకృతి వైపరీత్యాలు అధికమవుతున్నాయని ఆయన అన్నారు. మనకు జీవనాధారమైన గాలి, నీరు, నేల అన్నీ ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరాలు. వాటిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని,ఒక చెట్టు నాటడం ద్వారా మనం కేవలం మొక్కను నాటడం కాదు, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించే పునాది వేస్తున్నామని అన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం ఎంతో గొప్ప ఆలోచన. మన తల్లి మనకు జీవాన్ని ఇచ్చినట్లే, చెట్లు మన జీవనానికి అవసరమైన ప్రాణవాయువును అందిస్తాయని, అందుకే తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం అనేది తల్లికి ఇచ్చే అత్యంత విలువైన కానుక అని.. ఆ మొక్కను సంర క్షించడం ద్వారా తల్లిపట్ల మన ప్రేమను, ప్రకృతిపట్ల మన బాధ్యతను చాటవచ్చని అన్నారు.ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని పెద్ద చెట్టుగా పెంచాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమంలో ముందుండాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన పెంచి, ప్రతి కాలనీని, ప్రతి వీధిని, ప్రతి గ్రామాన్ని హరితవనంగా మార్చే దిశగా కృషి చేయాలని వారు కోరారు.పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు అందించడానికి మొక్కల పెంపకం అత్యంత అవసరమని, మనం నేడు నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు అమూల్యమైన సంపదగా నిలుస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించి, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, 'హరిత భారత్ -- స్వచ్ఛ భారత్' లక్ష్య సాధనకు అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరసింహ గౌడ్, శ్రావణ్ గౌడ్, సంజీవరెడ్డి, నందగిరి సురేష్, గుండ కృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com